RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY

తెలుగు దిన పత్రిక...

కింద పడ్డానని ఆగిపోకు,
తిరిగి ప్రయత్నం చేస్తే
విజయం నీదే
- అబ్దుల్ కలాం

ఆదివారం, 08 ఫిబ్రవరి 2026 | మెదక్ | పేజీలు :4 వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 04 | సంచిక 83

# రాజకీయ దురుద్దేశంతో చేసిన ఆరోపణ


## *- 1980లోనే ఓటరు జాబితాలోకి నా పేరు చేరలేదు*



**న్యూ ఢిల్లీ :** భారత పౌరసత్వాన్ని పొందడానికి మూడేళ్ల ముందే, కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ పేరును ఓటరు జాబితాలో చేర్చారనే అభియోగాన్ని సోనియా తరపు న్యాయవాదులు ఖండించారు. 1980లోనే ఓటర్ల జాబితాలో సోనియా పేరును చేర్చారనే ఆరోపణ పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నదని దిల్లీ సెషన్స్ కోర్టుకు వారు తెలిపారు. దిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు అడ్వకేట్, సెంట్రల్ దిల్లీ కోర్ట్ బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వికాస్ త్రిపాఠి సోనియాగాంధీపై ఈ ఆరోపణ చేశారు. ఈ మేరకు అభియోగంతో తొలుత 2025 సెప్టెంబరు 11న ఆయన దిల్లీలోని మెజిస్ట్రేట్ కోర్టులో క్రిమినల్ ఫిర్యాదు పిటిషన్ వేశారు. అయితే కోర్టు ఆ పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో ఆయన ఇదే అంశంపై దిల్లీలోని సెషన్స్ కోర్టులో రివిజన్ పిటిషన్‌ను దాఖలు చేశారు. తాజాగా శనివారం రోజు దిల్లీ సెషన్స్ కోర్టు దీనిపై వాదనలు ఆలకించింది. ఈ సందర్భంగా సోనియాగాంధీ తరపున అడ్వకేట్లు తరన్నుమ్ చీమా, కన్నికా సింగ్, ఆకాశ్ సింగ్‌లు కోర్టుకు అఫిడవిట్‌ను సమర్పించారు. సోనియా భారత పౌరసత్వాన్ని పొందడానికి మూడేళ్లు ముందే (1980లోనే), ఓటర్ల జాబితాలో ఆమె పేరును చేర్చారనే ఆరోపణ కేవలం రాజకీయ దురుద్దేశంతో చేసిందేనని వారు స్పష్టం చేశారు. అదొక నిరాధారమైన, పనికిమాలిన, చట్టాన్ని దుర్వినియోగం చేసే అభియోగమని సోనియా తరపు న్యాయవాదులు కోర్టుకు చెప్పారు. 1968లో రాజీవ్ గాంధీతో సోనియాగాంధీకి పెళ్లి జరిగింది. 1983 ఏప్రిల్ 30న ఆమెకు భారత పౌరసత్వం లభించింది.

# బస్తర్‌లో భయం పోయింది

## - ప్రభుత్వ చర్యల వల్ల మావోయిస్టులు లొంగిపోతున్నారు: ముర్ము



**ఛత్తీస్‌గఢ్ :** క్సలిజం వల్ల యువత, గిరిజనులు, దళితులు భారీగా నష్టపోయారని అని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. మావోయిస్టులపై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాత్మక చర్యల వల్ల బస్తర్‌లో భయం, అపనమ్మకం తొలగిపోయాయని తెలిపారు. అలాగే పెద్ద సంఖ్యలో నక్సలైట్లు లొంగిపోయారని పేర్కొన్నారు. అందరిలా సాధారణమైన జీవితం గడిపేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు. శనివారం ఛత్తీస్‌గఢ్ లోని జగదల్‌పుర్‌లో మూడు రోజుల బస్తర్ 'పండుమ్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ ఈ మేరకు మట్లాడారు. "బస్తర్ సహజ సౌందర్యం, సాంస్కృతిక సంపద ఎల్లప్పుడూ ప్రజలను ఆకర్షించాయి. కానీ దురదృష్టవశాత్తు నక్సలిజం అనే ముప్పు కారణంగా ఈ ప్రాంతం ఎన్నో సంవత్సరాలుగా నష్టపోయింది. అత్యధికంగా యువత, గిరిజనులు, దళితులే నష్టపోయారు. మావోయిస్టులపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయాత్మక చర్యల వల్ల భయం, అనుమానాల వాతావరణం ముగిసింది. మావోయిస్టులతో సంబంధం ఉన్న చాలా మంది ఇప్పుడు హింసను విడిచిపెడుతున్నారు. నేడు, బస్తర్‌లో అభివృద్ధి జరుగుతోంది. సంవత్స రాలుగా మూసివేసిన పాఠశాలలు తిరిగి తెరుస్తున్నారు. దీంతో పిల్లలు చదువుకుంటు న్నారు. అలాగే రోడ్లు నిర్మిస్తున్నారు. ఆరోగ్య సౌకర్యాలు అందుబాటులోకి వస్తున్నాయి. హింసను విడిచిపెట్టి జనజీవన స్రవంతిలోకి తిరిగి వచ్చిన వారిని నేను స్వాగతిస్తున్నా" అని ద్రౌపదీ ముర్ము తెలిపారు. గతంలో ఛత్తీస్‌గఢ్‌లో మావోయిజాన్ని స్వీకరించిన వారు ఇప్పుడు ఆయుధాలను వదులుకుని జనజీవన స్రవంతిలోకి తిరిగి వస్తున్నారని ద్రౌపద ముర్ము తెలిపారు. వారికి ప్రభుత్వం పునరావాసం కల్పిస్తోం దని అన్నారు. అలాగే లొంగిపోయిన నక్సలైట్లకు వివిధ రకాల శిక్షణలు అందిస్తున్నామని తెలిపారు.

# హుస్నాబాద్ అభివృద్ధే లక్ష్యం





**సిద్దిపేట, ఫిబ్రవరి 7:** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. శనివారం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్.. 3, 4, 15, 16 వార్డుల్లో ప్రచారం నిర్వహి ంచారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారాయన. ప్రచారంలో మంత్రి మాట్లాడుతూ.. తనను ఒకసారి ఎంపీగా ఎన్నుకుని పంపితే.. తెలంగాణ కోసం గొడవపడి ప్రత్యేక రాష్ట్రం తెచ్చిన వ్యక్తిగా ముఖ్యమంత్రి ప్రశంసిస్తున్నారని చెప్పారు. ఈ ఊరు ముఖం తెలి యని వ్యక్తి కూడా ఇక్కడకు వచ్చి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 'నేను శాసనసభ్యుడిని.. నన్ను రారా, పోరా అంటున్నారు.. బిడ్డా! పొలిమేర కూడా దాటనివ్వను' అని పొన్నం హెచ్చరిం చారు. హుస్నాబాద్ అభివృద్ధిపై చర్చకు రావాలని ప్రత్యర్థులకు సవాల్ విసిరారు మంత్రి పొన్నం. సిద్దిపేట, వరంగల్‌ను మించి హుస్నాబాద్‌ను అభివృద్ధి చేయాలనే ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు. పదేళ్ల క్రితం తమ హయాంలోనే శాతవాహన యూనివర్సిటీ వచ్చిందని.. మళ్లీ పదేళ్ల తర్వాత ఇప్పు డు ఇంజినీరింగ్, లా కాలేజీలు వచ్చాయని పేర్కొన్నారు. హుస్నాబాద్‌కు కరీంనగర్‌తో తల్లి పేగు సంబంధం ఉందని, దానిని బలవంతంగా సిద్దిపేటలో కలిపారని విమర్శించారు. ఆనాడు సీఎం.. పీసీసీ హోదాలో హుస్నాబాద్‌ను మళ్లీ కరీంనగర్‌లో కలుపుతామని చెప్పారని, ఆ బాధ్యత తనదేనని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తిచేసి హుస్నాబాద్ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని ప్రకటి ంచారని, కుర్చీలు వేసుకుని ఆ నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పి ఎందుకు కట్టలేదని ప్రశ్నించారు. ఏడాది క్రితం హుస్నాబాద్‌కు వచ్చినవారు ఇప్పుడు చూస్తే 'ఇది మా హుస్నాబాదేనా' అనేలా మార్పు తెచ్చామని మంత్రి చెప్పారు. హుస్నాబాద్ అభివృద్ధి కావాలనుకునే వారు.. కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి అభ్యర్థులను గెలిపించాలని మంత్రి ప్రభాకర్ కోరారు.

# మోదీని చూసి ఓటేస్తే గల్లీ బీజేపీ నేతలు పనిచేయకపోతే ఆయన్ను అడగలేం కదా?

**-గులాబీ బాస్ కేసీఆర్ రంగారెడ్డి జిల్లాకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారని నిలదీసిన సీఎం రేవంత్ రెడ్డి**

**- వికారాబాద్‌లో సీఎం పర్యటన**

**- గల్లీ బీజేపీ నేతలు పనిచేయకపోతే, మోదీని అడగలేమని వెల్లడి**



**హైదరాబాద్ :** ఓట్లు కావాలి కానీ ప్రజా సమస్యలను ఏనాడైనా పట్టించుకున్నారా? రేవంత్ రెడ్డి నిలదీశారు. వికారాబాద్ జిల్లా పరిగిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. ప్రాణహిత-చేవేళ్ల ప్రాజెక్టు కోసం రూ.38 వేల కోట్లతో నాటి సీఎం రాజశేఖర్‌రెడ్డి పూనుకున్నారని అన్నారు. కేసీఆర్ సీఎం అయ్యాక రంగారెడ్డి జిల్లాలోని ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమ నాయకుడని చెప్పుకునే కేసీఆర్, రంగారెడ్డి జిల్లాకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారని, కేసీఆర్ మనోడు కాదని పరాయి వాడని పక్క రాష్ట్రం గురించే ఆలోచిస్తారని, ఏపీ మాజీ మంత్రి రోజా పెట్టిన చేపలు పులుసు తిని రాయలసీమను రతనాల సీమ చేస్తానని కేసీఆర్ చెప్పారని ఆరోపించారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు కట్టేందుకు ప్రణాళికలు పూర్తి చేస్తాని, కేసీఆర్ కట్టిన కాళేశ్వరం మూడేళ్లలో కూలేశ్వరం అయ్యిందని, కాళేశ్వరం వల్ల కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు ఫామ్‌హౌస్‌లు వచ్చాయని ఎద్దేవా చేశారు. రూ.లక్ష కోట్లు పెట్టి కాళేశ్వరం కట్టి ప్రజాధనం వృథా చేశారని, గోదావరి జలాల ముసుగులో వేల కోట్లు కొల్లగొట్టి ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారని విమర్శించారు. గోదావరి జలాలను తీసుకొచ్చి తాండూరు, పరిగి, వికారాబాద్, చేవేళ్లను సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు. మోదీని చూసి ఓటేస్తే : అప్పులున్నా ఎన్నో సంక్షేమ పథకాలు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత పాలకులు చేసిన తప్పులను సరిచేస్తూ పాలన కొనసాగిస్తు న్నామని, రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగి స్తున్నామని పేర్కొన్నారు. స్థానిక సమస్యలు పరిష్కరించేందుకు బీఆర్ఎస్, బీజేపీ ప్రయత్నిం చలేదని, ప్రధాని మోదీని చూసి ఓటేయాలని బీజేపీ నేతలు అడుగుతున్నారని, పెళ్లి పెద్దను చూసి పిల్లను ఇస్తే పిల్లగాడు పనికి రాకపోతే ఏం చేయాలని ఎద్దేవా చేశారు. మోదీని చూసి ఓటేస్తే, గల్లీ బీజేపీ నేతలు పనిచేయకపోతే, మోదీని అడగలేము కదా అని ప్రశ్నించారు. ఆ 2 పార్టీల మధ్య చీకటి ఒప్పందం : బీఆర్ఎస్‌ను ప్రజలు బొందపెట్టారని, కాంగ్రెస్‌తో పోరాడటం మా వల్ల కాదని, బీజేపీతో బీఆర్ఎస్ కలిసిపోయిందని, కాంగ్రె స్‌ను ఓడించేందుకు బీజేపీ, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం చేసుకు న్నాయని విమర్శించారు. పదేళ్లలో సమస్యలు పరిష్కరించి ఉంటే బీఆర్ఎస్ నేతలు అడగకుండానే ఓటేసేవారని అన్నారు. సమ స్యలు పరిష్కరించి ఉంటే బీఆర్ఎస్, బీజేపీ నేతలు వంగి వంగి దండాలు పెట్టాల్సిన పరిస్థితి ఉండేది కాదని హితవు పలికారు.

# కేంద్రంపై పిచ్చి ప్రేలాపనలు మానుకో




**హైదరాబాద్, ఫిబ్రవరి 7 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటరి చ్చారు. తమను విమర్శించే ముం దు సీఎం రేవంత్ ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు. శనివారం కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. రేవంత్ తనను కల్వకుంట్ల కిషన్ రావు అని విమర్శించారని.. తానెలా కల్వకు ంట్ల కిషన్ రావు అవుతాను అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబా న్ని కాపాడాల్సిన అవసరం తనకు ఎందుకుంటుందని నిలదీశారు. పిచ్చి ప్రేలాపనలు చేయొద్దు. పనికిరాని, పసలేని ఆరోపణలు చేయడం రేవంత్ రెడ్డికి బాగా అలవాటైందని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. రేవంత్ చెత్త విమర్శలకు తాను చాలాసార్లు కౌంటరిచ్చానని అన్నారు. మళ్లీ మళ్లీ ఆయన పిచ్చి ప్రేలాపనలు చేయొద్దని.. ఈ విషయాన్ని ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. కేంద్రంపై అనవసరంగా మాట్లాడితే ఊరుకోమని హెచ్చరించారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి నాడు ఇందిరాగాంధీని గెలిపిస్తే.. ఆ జిల్లా ప్రజలకు, తెలంగాణకు ఆమె ఏం చేశారో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ప్రచారానికి పవన్ కల్యాణ్. పధానమంత్రి నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చాక దేశంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని కిషన్ రెడ్డి వివరించారు. తమ ఎంపీలకు మోదీ సమ ప్రాధాన్యం ఇస్తారని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల తర్వాత కేంద్రం తెలంగాణకు ఏం చేసిందో చెబుతామని తెలిపారు. ఈ ఎన్నికల ప్రచారానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వచ్చే అంశంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉందని కిషన్ రెడ్డి తెలిపారు.

# కాంగ్రెసోళ్లు బంగారం ఇచ్చేవాళ్లు కాదు మెడలో పుస్తెలతాడు ఎత్తుకెళ్లే బ్యాచ్



**హైదరాబాద్, ఫిబ్రవరి 7 :** కాంగ్రెసోళ్లు బంగారం ఇచ్చేవాళ్లు కాదు.. మెడలో పుస్తెలతాడు ఎత్తుకెళ్లే బ్యాచ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ నేతలు దండుపాళ్యం బ్యాచ్.. స్టువర్టుపురం దొంగలని ఎద్దేవా చేశారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కేటీఆర్ పాల్గొన్నారు. ముందుగా కొయ్యగుట్టలో అమరవీరుల స్తూపం వద్ద కేటీఆర్ నివాళులర్పించారు. కొయ్యగుట్ట నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌తో కలిసి ఆయన భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మోసాలను ఎండగట్టారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చిందని.. వాటిలో ఒక్క హామీనైనా నెరవేర్చిందా అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో తులం బంగారం లేదు.. స్కూటీలు లేవు.. ఆరు గ్యారెంటీలు లేవని విమర్శించారు. రైతుబంధు లేదు.. రైతు భరోసా లేదని అన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని చెప్పి మోసం చేశారని అన్నారు. అసలు కాంగ్రెస్ చెప్పిన నాలుగు వేల పెన్షన్ ఎవరికైనా వస్తుందా అని ప్రశ్నించారు. ఫ్రీ బస్సు పేరుతో రేవంత్ రెడ్డి మహిళలను మోసం చేస్తున్నాడని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ మనిషి కాదు అని అన్నారు. మోదీ, రేవంత్ రెడ్డి ఇద్దరూ తోడు దొంగలని ఆరోపించారు. రేవంత్, ప్రధాని మోదీ మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌నే గెలిపించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి జరిగిందని కేటీఆర్ అన్నారు. తామే బాన్సువాడను మున్సిపాలిటీ చేశామని గుర్తుచేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో బాన్సువాడ నియోజకవర్గంలో 10వేల కోట్లతో అభివృద్ధి జరిగిందని వివరించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డికి కేసీఆర్ ఏం అన్యాయం చేశాడని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి వేసే ఎంగిలి మెతుకులకు పోచారం ఎగిరెగిరి పడ్డాడని విమర్శించారు. బాన్సువాడ ప్రజలు గులాబీ జెండా ఎగురాలని అనుకుంటున్నారని అన్నారు. పోచారం లాంటి దొంగలకు సద్దులు కట్టింది చాలని కాంగ్రెస్ నాయకులకు హితవు పలికారు.

# భారత్ అమెరికాకు ఇది గుడ్ న్యూస్ మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై మోదీ



**న్యూ ఢిల్లీ :** భారత్- అమెరికా మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. ఇది ఇరుదేశాలకు గుడ్‌న్యూస్ అని అన్నారు. ఈ ఒప్పందం భారత్-అమెరికా మధ్య, బలమైన భాగస్వామ్యం, పెరుగుతున్న విశ్వాసం, చైతన్యాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు. ఇరుదేశాల మధ్య సంబంధాల బలోపేతానికి వ్యక్తిగతంగా కృషిచేసిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు ప్రధాని మోదీ ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం భారతీయ రైతులు, పారిశ్రామికవేత్తలు, ఎంఎస్?ఎంఈలు, స్టార్టప్ ఆవిష్కర్తలు, మత్స్యకారులకు కొత్త అవకాశాలను సృష్టిస్తుందని ప్రధాని మోదీ తెలిపారు. దీని వల్ల మేకిన్ ఇండియా సంకల్పాన్ని బలోపేతం చేస్తుందని వివరించారు. మహిళలు, యువతకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పిస్తుందన్నారు. ఇరు దేశాల మధ్య పెట్టుబడులు, సాంకేతికతల భాగస్వామ్యం పెరుగుతుందని ప్రధాని వెల్లడించారు. సరఫరా గొలుసుల్ని బలోపేతం చేసి ప్రపంచ వృద్ధికి దోహదం చేస్తుందని రాసుకొచ్చారు. వికసిత్ భారత్ దిశగా ముందుకు సాగుతున్న ఈ తరుణంలో భవిష్యత్ ఆధారిత ప్రపంచ భాగస్వామ్యాన్ని నిర్మించేందుకు కట్టుబడి ఉన్నట్లు మోదీ పేర్కొన్నారు. మేకిన్ ఇండియాను మరింత బలోపేతంఈ ఒప్పందం భారత్-అమెరికా మధ్య పరస్పర ప్రయోజనకరమైన వాణిజ్య భాగస్వామ్యాన్ని సాకారం చేస్తుందని విదేశాంగమంత్రి జైశంకర్ పోస్ట్‌చేశారు. మన ఎగుమతిదారులకు భారీ మార్కెట్ యాక్సెస్ కల్పించి అవకాశాలను సృష్టిస్తుందన్నారు. మేకిన్ ఇండియాను మరింత బలోపేతం చేసే కొత్త మార్గాలు తెరుచుకున్నాయని జైశంకర్ వివరించారు.

## గ్రూప్-1పై మళ్లీ సుప్రీంకోర్టుకు

# న్యాయపోరాటానికి నిరుద్యోగులు సిద్ధం

**హైదరాబాద్:** గ్రూప్-1 నియామకాలపై న్యాయ పోరాటానికి నిరుద్యోగులు సిద్ధమయ్యారు. మళ్లీ సుప్రీం కోర్టును ఆశ్రయించాలని నిర్ణయిం చారు. గ్రూప్-1పై హైకోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. సింగిల్‌బెంచ్ తీర్పును సస్పెండ్ చేయడంతో ఇప్పటికే ఉద్యోగాలు పొందిన వారికి ఊరట లభించింది. హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పుపై న్యాయ నిపుణులను సంప్రదించి వీలైనంత త్వరగా సుప్రీం కోర్టులో కేసు వేసేందుకు ఏర్పా ట్లు చేసుకుంటున్నారు అన్ని స్థాయిల్లోనూ పోరా టంగ్రూప్-1పై అభ్యర్థులు, నిరుద్యోగ జేఏసీ నేతలు పోరాటం చేస్తున్నారు. ఇప్పటికే ఒకసారి జీవో-29పై సుప్రీంకోర్టుకు వెళ్లారు. ఆ తర్వా త ఫైనల్‌కీపై ఉన్నత న్యాయస్థానం తలుపులు తట్టారు. ఫైనల్ కీలో అనేక తప్పులున్నాయని, తమ అభ్యంతరాలను టీజీపీఎస్సీ పట్టించు లేద ని, తమకు న్యాయం చేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

# కాంగ్రెస్ మాటలు నీటి మూటలు

- కాంగ్రెస్కు ఓటు వేసి మరోసారి మోసపోవద్దు.
- ఈ నెల 11న కారు గుర్తుకు ఓటేయండి.
- మాజీ డిప్యూటీ స్పీకర్ యం . పద్మాదేవేందర్ రెడ్డి.

మెదక్ ఫిబ్రవరి 7 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి





కాంగ్రెస్కు ఓటేసి మరోసారి మోసపోవద్దని మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం.పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. మెదక్ పట్టణంలోని 24,31,26,27,28,15,30 వార్డుల్లో శనివారం బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు అంకం. చంద్రకళ, ఆర్కేరామగిరి.శ్రీనివాస్,మ్యాదరి దీపక్ కుమార్,అస్తరిగళ్ల పల్లె రాణి బాలరాజ్,బండి పూజ నరేష్ , ఆరేళ్ళ. గాయత్రి మల్లికార్జున్ గౌడ్, నింగమైల. కిరణ్ తరుపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కెసిఆర్ సహకారంతో మెదక్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. పట్టణ ప్రజల చిరకాల కోరిక అయిన మెదక్ జిల్లా కేంద్రం ఏర్పాటు చేసి ప్రజల కల నెరవేసినట్లు చెప్పారు. కలెక్టరేట్,జిల్లా ఎస్పీ కార్యాలయం, రోడ్ల విస్తరణ తోపాటు ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు.గత ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్లు చెప్పారు. మిషన్ భగీరథ పథకం త్రాగు నీటి ఎద్దడి పరిష్కారం, పంటల సాగుకు నిరంతరంగా 24 గంటల విద్యుత్ సరఫరా, రైతు బీమా, రైతు బంధు పథకాలను అమలు చేసినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ హామీలు నీటి మూటలు అయ్యాయని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు.ఆసరా పెన్షన్లు , రైతులకు సంపూర్ణ రుణమాఫీ, కల్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం ఇస్తామన్న హామీలు నెరవేర్చడం లేదని ఆరోపించారు. మెదక్ పట్టణంలో అభివృద్ధి పడక వేసిందని,మెదక్లో ఎక్కడ చూసినా తాను చేసిన అభివృద్ధి పనులు దర్శనమిస్తున్నాయని అన్నారు. రెండేళ్లుగా ఒక అభివృద్ధి పని జరగలేదని చెప్పారు. ఇది మల్కాజిగిరి కాదని,ఇక్కడ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే చూస్తూ కోరుకునేది లేదన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను ఆశీర్వదించి,అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. దొంగ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ను ప్రజలు మరోసారి నమ్మి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ నాయకులు ఓటు కోసం వస్తే హామీల అమలుపై నిలదీయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్తోనే అభివృద్ధి సాధ్యమని,మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన హౌసింగ్ ఏ ఈ రియాజుద్దీన్



**చేగుంట ఫిబ్రవరి 08, మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలం చందాయిపేట్ గ్రామాన్ని మండల హౌసింగ్ ఏ ఈ, రియాజుద్దీన్ శనివారం సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణలను పరిశీలించారు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణంలో వాడవలసిన ఇసుక,కంకర, సిమెంట్, సలాక, ఏ పనిని ఎలా, కలిపి వాడాలనే దానిపై లబ్ధిదారులకు తెలియజేశారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం పనులు జరుపుకుంటే బిల్లులువేనూ వెంటనే బిల్లులు రావడానికి తాను కృషి చేస్తానని లబ్ధిదారులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాలూకా మహేశ్వరీ సాయిబాబా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొహమ్మద్ ముజామిల్,సెక్రటరీ కృష్ణ, కారోబార్ ఎల్లమేశ్వర్,లబ్ధిదారులు సాజీద్, తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది పనితీరుపై అధికారులతో ఆరా

**విధులు, బాధ్యతలను గుర్తు చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ కలెక్టరేట్ ఫిబ్రవరి 7 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి

కలెక్టరేట్ కార్యాలయంలోని పలు వివిధ శాఖల కార్యాలయాలను కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.కలెక్టరేట్ కార్యాలయంలో ఎన్ఐసీ కార్యాలయం తో పాటు డిఆర్డిఓ, సివిల్ సప్లై, సంక్షేమ శాఖ , కార్యాలయాలను పరిశీలిస్తూ . అధికారులు సిబ్బంది పనితీరును ఆరా తీశారు. కార్యాలయాల్లో సిబ్బంది విధులకు సక్రమంగా హాజరవుతూ ఆ శాఖ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. కార్యాలయాలు పరిశీలనలో కలెక్టర్ వెంట డి.ఆర్.ఓ భుజంగరావు డిఆర్డిఓ శ్రీనివాసరావు,, ఏవో యూనస్, సూపరిండెంట్ రవీందర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు





# గ్రామ పంచాయతీ ని పరిశీలించిన డిఎల్పిఓ యాదయ్య

**చేగుంట ఫిబ్రవరి 7, మెదక్ టుడే న్యూస్**

చేగుంట మండలం చందాయిపేట్ గ్రామపంచాయతీని డీఎల్పిఓ యాదయ్య ఆకస్మిక తనిఖీ నిర్వహించారు, ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఉన్న పలు రికార్డులను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో, సర్పంచ్ తాలూకా మహేశ్వరీ సాయిబాబా, ఉపసర్పంచ్ పబ్బ నాగేష్ గుప్తా, సెక్రటరీ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ రాక్షస పాలనను అంతం చేయాలి - బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కాట సునీత రాజేష్ గౌడ్ పిలుపు





**పటాన్ చెరు ఫిబ్రవరి: 07(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం ఇంద్రేశం మున్సిపాలిటీ 4వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి శ్రీమతి దండు స్రవంతి నర్సింలు గారి విజయానికి మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కాట సునీత రాజేష్ గౌడ్ శనివారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని ఆమె అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సునీత రాజేష్ గౌడ్ గారు మాట్లాడుతూ.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు:రాక్షస పాలన: తెలంగాణలో ప్రస్తుతం రాక్షస పాలన కొనసాగుతోందని, ప్రజల సంక్షేమాన్ని ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఆమె విమర్శించారు.దిగజారుడు రాజకీయాలు: ఓట్ల కోసం కాంగ్రెస్ నాయకులు రంగురంగుల అబద్ధపు మాటలు చెబుతూ, డబ్బులు ఎరవేస్తూ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు.అభివృద్ధి బీఆర్ఎస్తోనే: కేసీఆర్ గారి నాయకత్వంలోనే రాష్ట్రం, మున్సిపాలిటీలు అభివృద్ధి చెందాయని, ఆ ప్రగతి కొనసాగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఓటర్లకు విన్నపం:వచ్చే ఫిబ్రవరి 11న జరగనున్న ఎన్నికల్లో ప్రజలందరూ ఆలోచించి, అభివృద్ధికి నిదర్శనమైన కారు గుర్తుకే తమ అమూల్యమైన ఓటు వేయాలని కోరారు. 4వ వార్డు అభ్యర్థి దండు స్రవంతి ని భారీ మెజారిటీతో గెలిపించి, వార్డు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇబ్రహీంపూర్ గ్రామంలో 128వ రామా బాయ్ జయంతి వేడుక



**చేగుంట ఫిబ్రవరి 08 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండల ఇబ్రహీంపూర్ గ్రామంలోరామా బాయ్128వ జయంతి గ్రామ సర్పంచి కోమల జ్యోతి,ఉపసర్పంచి చౌదరి శ్రీనివాస్, చిత్రపటానికి పూలమాలలు వేయడం జరిగింది. భారత సామాజిక విప్లవ చరిత్రలో రమాబాయి అమ్మస్థానం భారతదేశంలో సామాజిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంత గొప్పదో ఆ మహోన్నత విప్లవ వెనుక నిలిచిన మాత అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు ఎగ్గడి శేఖర్,ఎగ్గడి నర్సింలు,ఎగ్గడి బాబు, మొయ్య బాబు, తదితరులు పాల్గొన్నారు.

# తాగుదామని నమ్మించి హత్య చేసిన ప్రాణ స్నేహితుడు

- పాత కక్షతో యువకుడి హత్య.. నిందితుడి అరెస్ట్
- బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖాజిపల్లి జిఎంఆర్ కాలనీలో ఘటన

**జిన్నారం ఫిబ్రవరి : 07(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

మద్యం మత్తులో మొదలైన గొడవ, పాత కక్ష చివరకు ఒక యువకుడి ప్రాణం తీసింది. ఖాజిపల్లి గ్రామం, జీఎంఆర్ కాలనీ ప్రాంతంలో కలకలం రేపిన ఈ హత్య కేసును బొల్లారం పోలీసులు కేవలం రెండు రోజుల్లోనే ఛేదించి, నిందితుడిని అరెస్ట్ చేశారు. ఈ కేసు వివరాలను బొల్లారం ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి వెల్లడిస్తూ, నేపాల్కు చెందిన దీపన్ తప (26) అనే యువకుడు ఈ నెల 4వ తేదీన ఖాజిపల్లి గ్రామం జీఎంఆర్ కాలనీ సమీపంలోని నిర్మానుష్య ప్రాంతంలో తీవ్ర రక్తస్రావంతో శవమై కనిపించాడని తెలిపారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు, ఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసు దర్యాప్తు లో అమీన్పూర్ డీఐ సత్యనారాయణ, పటాన్చెరు డీఐ రాజు వారి సిబ్బంది అందించిన సహకారంతో, సీసీ కెమెరా దృశ్యాలు మరియు సాంకేతిక ఆధారాల సాయంతో గొల్లగూడెంకు చెందిన వరకంటి దిలీప్ (26)ను నిందితుడిగా గుర్తించి, శుక్రవారం మధ్యాహ్నం అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో నిందితుడు తన నేరాన్ని అంగీకరించాడు. నిందితుడు దిలీప్ మరియు మృతుడు దీపన్ తప గతంలో స్నేహితులని, ఒకసారి మద్యం తాగే సమయంలో జరిగిన గొడవ వల్ల దీపన్ పై దిలీప్ పగ పెంచుకున్నాడని విచారణలో తేలింది. పథకం ప్రకారం ఈ నెల 3వ తేదీ రాత్రి, మద్యం తాగుదామని దీపన్ను నమ్మించి దిలీప్ తన స్కూటీపై నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లాడు. అక్కడ ఇద్దరూ కలిసి మద్యం సేవించిన తర్వాత, దీపన్ మత్తులోకి జారుకోగానే దిలీప్ ముందస్తు పథకం ప్రకారం రాయితో తలపై బలంగా కొట్టి హత్య చేశాడు. అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా మృతుడి ఫోన్ను దారిలో విసిరేసి అక్కడి నుంచి పారిపోయాడు. కేసును ఛేదించడంలో చురుగ్గా వ్యవహరించిన అధికారులను, సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించడం జరిగింది.




# అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్లైన్ దరఖాస్తులు ఆహ్వానం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

- ఈ నెల 9 నుండి ఆన్లైన్ లో దరఖాస్తులు సమర్పించాలి.

మెదక్ ఫిబ్రవరి 7 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి



సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026--28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రెడిటేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఫిబ్రవరి 28తో ముగియనున్నందున అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు.జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను ఓరిజినల్ జిల్లా పౌరసంబంధాల అధికారి నకు సమర్పించాలన్నారు.యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ **http://ipr.telangana.gov.in** ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.జిల్లా స్థాయిలో ఆన్ లైన్ దరఖాస్తులను ఫిబ్రవరి 9 నుండి సమర్పించాలని, అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# గడ్డపోతారంలో బీఆర్ఎస్ ప్రభంజనం

# హరీష్ రావు రోడ్ షోతో కదిలివచ్చిన జనసంద్రం

- కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టిన మాజీ మంత్రి హరీష్ రావు.
- మున్సిపాలిటీల అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం
-సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి.
- గులాబీ జెండా గెలుపే లక్ష్యంగా తుమ్మల పాండురంగా రెడ్డి వ్యూహరచన.





**పటాన్‌చెరు ఫిబ్రవరి: 07(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గడ్డపోతారంలో నిర్వహించిన రోడ్ షో రాజకీయంగా పెను సంచలనం సృష్టించింది. రాష్ట్ర మాజీ మంత్రి శ్రీ తన్నీరు హరీష్ రావు పాల్గొన్న ఈ భారీ బహిరంగ ప్రచారంలో బీఆర్ఎస్ శ్రేణులు శక్తివంచన లేకుండా కదిలివచ్చాయి. ఈ సందర్భంగా నియోజకవర్గ సీనియర్ నాయకులు శ్రీ గూడెం మధుసూదన్ రెడ్డి మరియు అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీ తుమ్మల పాండురంగా రెడ్డి అగ్రభాగాన నిలిచి ప్రచారాన్ని నడిపించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ మోసపూరిత పాలన: "ఓట్ల కోసం రంగురంగుల అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, నేడు ప్రజలను నట్టేట ముంచిందని, ఇది రాక్షస పాలనను తలపిస్తోందని" ఆయన మండిపడ్డారు.అభివృద్ధికి అడ్డుకట్ట: "కేసీఆర్ గారి హయాంలో నిరంతరాయంగా జరిగిన అభివృద్ధి, నేడు కాంగ్రెస్ అసమర్థత వల్ల కుంటుపడుతోందని, ఐదు మున్సిపాలిటీల ప్రగతి ఆగకూడదంటే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని" పిలుపునిచ్చారు.
డబ్బు రాజకీయాలకు చెక్: "డబ్బులు చూపి, ప్రలోభాలకు గురిచేసి ఓట్లు దండుకోవాలని చూస్తున్న వారికి బుద్ధి చెప్పాలని, కారు గుర్తుపై ఓటు వేసి మన ఆత్మగౌరవాన్ని చాటాలని" కోరారు. ప్రచారంలో పాల్గొన్న సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో జరిగిన అద్భుతమైన అభివృద్ధి బీఆర్ఎస్ మార్కు అని కొనియాడారు. కేసీఆర్ హయాంలో జరిగిన సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ చేరాయని, ఈ అభివృద్ధి నిరంతరాయంగా సాగాలంటే కారు గుర్తుకే ఓటు వేయాలని ఆయన పిలుపునిచ్చారు.మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి మాట్లాడుతూ, అధికార దాహంతో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అబద్ధపు హామీలు ఇచ్చి మోసం చేస్తోందని మండిపడ్డారు. ఓట్ల కోసం వారు చేసే కుట్రలను గడ్డపోతారం ప్రజలు తిప్పికొట్టాలని, అభివృద్ధికి మారుపేరైన బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కోఆర్డినేటర్ ఆదర్శ రెడ్డి, గూడెం విక్రమ్ రెడ్డి తో పాటు మాజీ ఎంపీపీ దేవానంద్, మాజీ జడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, నందిగామ వెంకట్ రెడ్డి, మాజీ కౌన్సిలర్స్ కృష్ణ, ఉపేందర్ రెడ్డి, బిజిలి రాజు, కొల్లూరు గోపాల్,తదితరులు పాల్గొన్నారు. సీనియర్ నాయకులు దాసు యాదవ్, తలారి రాములు, మహేంద్ర రెడ్డి, నల్ల మాధవ్ రెడ్డి, చౌటకురి నరసింహా రెడ్డి, చౌటకురి మహిపాల్ రెడ్డి, ఐలాపూర్ నర్సింగ్ రావు, శ్రీనివాస్ రెడ్డి, కొల్లూరి యాదగిరి, ఈశ్వర్, నాగరాజు మరియు యువ నాయకులు తుమ్మల రుష్వంత్ రెడ్డి, ఈర్ల శ్రీకాంత్, ఈర్ల ప్రశాంత్, తుమ్మల ప్రతాప్ రెడ్డి, దీపక్ రెడ్డి, ఆర్కల నిఖిల్ రెడ్డి, సుశాంత్ రెడ్డి తదితరులు పాల్గొని ప్రచారాన్ని దిగ్విజయం చేశారు.

# చిట్కుల్‌లో కాంగ్రెస్ జోరు ఇంటింటి ప్రచారంలో నీలం కవిత ముదిరాజ్

- చేతి గుర్తుకే మన ఓటు -- వార్డు మహిళలతో కలిసి విస్తృత ప్రచారం.
ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలే గెలిపిస్తాయని ధీమా.






**పటాన్ చెరు ఫిబ్రవరి 07:మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ 4వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి శ్రీమతి నీలం కవిత ముదిరాజ్ శనివారం తన వార్డులో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డులోని మహిళలతో కలిసి ఇంటింటికీ వెళ్తూ, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా నీలం కవిత ముదిరాజ్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందుతున్నాయని పేర్కొన్నారు. "మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సిలిండర్ సబ్సిడీ, ఉచిత విద్యుత్ వంటి పథకాలు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని" ఆమె వివరించారు. వార్డు అభివృద్ధి చెందాలన్నా, సంక్షేమ ఫలాలు అందరికీ చేరాలన్నా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో వార్డు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కవిత ముదిరాజ్ కి మంగళ హారతులతో స్వాగతం పలికారు. ప్రజల నుండి లభిస్తున్న విశేష స్పందన చూస్తుంటే చిట్కుల్ 4వ వార్డులో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేశాయి. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం - తెల్లాపూర్‌లో భారీ అవగాహన సదస్సు

- కార్మిక చట్టాలు, భద్రతా ప్రమాణాలపై అధికారుల దిశానిర్దేశం.
- పాల్గొన్న ఏసీపీ నర్సింగి, లేబర్ అధికారులు మరియు 600 మంది కార్మికులు.






**రామచంద్రపురం ఫిబ్రవరి: 07(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం రామచంద్రపురం మండల్ తెల్లాపూర్‌లోని మై హోమ్ సాయుక్ లేబర్ క్యాంప్‌లో శనివారం కార్మికులు, మేస్త్రీలు మరియు టెకేదార్లకు కార్మిక చట్టాలు, సంక్షేమ పథకాలు మరియు పనిస్థలంలో భద్రతపై భారీ అవగాహన సదస్సు నిర్వహించబడింది. నర్సింగి ఏసీపీ, కొల్లూరు పోలీస్ ఇన్స్పెక్టర్, లేబర్ అధికారులు మరియు నిర్మాణ స్థల మేనేజర్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 600 మంది కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మిక శాఖ అధికారి శ్రీ యాదయ్య, పటాన్‌చెరు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శ్రీ ప్రవీణ్, మరియు నారాయణఖేడ్ ఏఎల్ఓ సమక్షంలో అధికారులు కార్మికులకు పలు కీలక సూచనలు చేశారు:చట్టబద్ధమైన విధానాలు: పనిస్థలంలో కార్మికులు ఎదుర్కొనే సమస్యలను చట్టబద్ధమైన మార్గాల్లోనే పరిష్కరించుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ చట్టాన్ని అతిక్రమించకూడదని సూచించారు. భద్రతా నియమాలు: నిర్మాణ రంగంలో పనిచేసేటప్పుడు తప్పనిసరిగా భద్రతా నియమాలు పాటించాలని, క్రమశిక్షణతో వ్యవహరించాలని అధికారులు స్పష్టం చేశారు. ప్రభుత్వ ఫలాలు: ప్రభుత్వం కార్మికుల కోసం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను వివరించి, వాటిని ఏ విధంగా పొందాలో అవగాహన కల్పించారు. పోలీస్ మరియు కార్మిక శాఖ అధికారులు మాట్లాడుతూ.. కార్మికులు సురక్షితమైన మరియు చట్టబద్ధమైన వాతావరణంలో పనిచేయాలని ప్రోత్సహించారు. కార్మికుల సంక్షేమం మరియు రక్షణ కోసం తమ శాఖల నుండి సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని వారు హామీ ఇచ్చారు. సెక్యూరిటీ పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను మేనేజ్‌మెంట్‌కు వివరించారు.
ఈ కార్యక్రమంలో నిర్మాణ సంస్థ ప్రతినిధులు, పోలీసు సిబ్బంది మరియు కార్మిక సంఘాల నేతలు పాల్గొన్నారు.

# మీ అభివృద్ధి మా బాధ్యత

కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం..
- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కే ఓటు వెయ్యండి...
- నీలం మధు ముదిరాజ్...





**జిన్నారం ఫిబ్రవరి: 07(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రతి కుటుంబ అభివృద్ధి సంక్షేమం కోసం పనిచేస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం జిన్నారం మున్సిపాలిటీ జంగంపేట, జిన్నారం, మంగంపేట్, ఊట్ల, నల్తూర్ గ్రామాల పరిధిలోని వివిధ వార్డులలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని నియోజకవర్గ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మీకు కావాల్సిన అభివృద్ధి సంక్షేమం బాధ్యత మేము తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఇంటికి సంక్షేమం, అభివృద్ధి చేయాలనే తలంపుతో ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ ప్రతి ఒక్కరికి సంక్షేమానికి కృషి చేస్తుందని కొనియాడారు. మహా లక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు ఉచిత బస్ ప్రయాణం తో పాటు పేదలకు గృహ లక్ష్మీ పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తున్నామని తెలిపారు. నూతన మున్సిపాలిటీల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం 15 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులను కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నికలు పూర్తికాగానే ఈ నిధులతో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాల అభివృద్ధి కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, అభ్యర్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# ఫోరెన్సిక్ ల్యాబ్‌లో ఫైర్ యాక్సిడెంట్.. అనుమానాలు వ్యక్తం చేసిన కేటీఆర్

**హైదరాబాద్** నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో జరిగిన అగ్నిప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్






ప్రెసిడెంట్ కేటీఆర్ అనుమానాలు వ్యక్తం చేశారు. ఓటుకు నోటు కేసుకు సంబంధించిన వాయిస్ రికార్డింగ్‌లను, ఫోన్ ట్యాపింగ్ కేసులో కాంగ్రెస్ ప్రభుత్వం పుట్టించిన తప్పుడు ఆధారాలను కప్పిపుచ్చడానికి చేసిన ప్రయత్నంగా కనిపిస్తుందని సందేహం వ్యక్తంచేశారు. ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా కేటీఆర్ స్పందించారు. కాగా, బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ కూడా ట్విట్టర్ వేదికగా స్పందించారు. మొత్తం ల్యాబ్ కాలిపోతుంది.. ఏ ఆధారాలు నాశనం చేశావు అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ (ఖీూా)లో శనివారం ఉదయం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ల్యాబ్‌లోని మొదటి అంతస్తులో ఉన్న కంప్యూటర్ ల్యాబ్‌లో తొలుత మంటలు చెలరేగాయి. నిమిషాల వ్యవధిలోనే మంటలు భవనంలోని ఇతర ప్రాంతాలకు వ్యాపించాయి. దీంతో లోపల ఉన్న కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోయాయి. అగ్నిప్రమాదం కారణంగా ఆ ప్రాంతమంతా దట్టంగా నల్లటి పొగ అలుముకుంది. ప్రమాదాన్ని గమనించిన కార్యాలయ సిబ్బంది ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు. అగ్ని ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని ఐదు ఫైరింజన్లతో మంటలనున అదుపులోకి తీసుకొచ్చారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగిందని అధికారులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. కాగా, ప్రమాదం గురించి తెలియగానే నార్త్ జోన్ డీఐజీ శ్వేత, ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి ల్యాబ్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ల్యాబ్‌లో కీలకమైన కేసులు, ఫోరెన్సిక్ ఆధారాలకు సంబంధించిన డాక్యుమెంట్లు ఏవైనా దెబ్బతిన్నాయా అనే కోణంలో అధికారులు ఆరా తీస్తున్నారు. ప్రస్తుతానికి ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని, మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చిన తర్వాత ఆస్తి నష్టంపై స్పష్టత వస్తుందని పోలీసులు తెలిపారు.

మెదక్ టుడే
ఆదివారం, 08 ఫిబ్రవరి 2026

# అమెరికా ట్రేడ్ డీల్‌తో రైతులకు భారీ ప్రయోజనం
## భారత్ ఎగుమతిదారులకు 30ట్రిలియన్ డాలర్ల మార్కెట్

**న్యూఢిల్లీ:** భారత్–అమెరికా మధ్య కుదిరిన మధ్యంతర వాణిజ్య ఒప్పందం రూపకల్పనను కేంద్ర వాణిజ్య మంత్రి పీయూశ్ గోయల్ శనివారం ప్రశంసించారు. ఈ ఒప్పందం భారతీయ ఎగుమతిదారులకు 30 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ను అందుబాటులోకి తెస్తుందని ఆయన పేర్కొన్నారు. ఎంఎస్‌ఎంఈలు, రైతులు, మత్స్యకారులకు ప్రయోజనం చేకూరుస్తుందని తెలిపారు. మధ్యంతర వాణిజ్య ఒప్పందం భారత్ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని వెల్లడించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.'ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దృఢ నాయకత్వంలో భారత్– అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం తుది దశకు చేరుకుంది. ఇది భారత ఎగుమతిదారులకు ప్రత్యేకించి ఎంఎస్‌ఎంఈలు, రైతులు, మత్స్యకారులకు 30 ట్రిలియన్ డాలర్ల మార్కెట్‌ను తెరుస్తుంది. ఎగుమతుల పెరుగుదల లక్షలాది కొత్త ఉద్యోగాలను, ముఖ్యంగా మహిళలు, యువతకు అవకాశాలను సృష్టిస్తుంది. ఈ ఒప్పందం భారత ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుంది' అని పీయూశ్ గోయల్ వెల్లడించారు.సుంకాల తగ్గింపు ఈ రంగాలకు భారీ అవకాశాలుఈ ఒప్పందం కింద అమెరికా భారత వస్తువులపై విధించే పరస్పర సుంకాలను 18 శాతానికి తగ్గించనుంది. దీని వల్ల పలు రంగాల్లో భారీ అవకాశాలు లభిస్తాయని పీయూశ్ గోయల్ తెలిపారు. వస్త్రాలు, తోలు, పాదరక్షలు, ప్లాస్టిక్, రబ్బరు ఉత్పత్తులు, సేంద్రీయ రసాయనాలు, గృహాలంకరణ వస్తువులు, చేతివృత్తుల ఉత్పత్తులు, ఎంపిక చేసిన



యంత్రాలు వంటి కీలక రంగాలలో భారీ మార్కెట్‌కు అవకాశం లభిస్తుందని కేంద్రమంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం వల్ల ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన అమెరికాలో భారత ఎగుమతులకు గణనీయమైన ప్రోత్సాహం ఇవ్వనున్నాయని పేర్కొన్నారు.కొన్ని వస్తువులపై జీరో టారిఫ్‌జెనరిక్ ఫార్మాస్యూటికల్స్, రత్నాలు, వజ్రాలు, విమాన భాగాలు వంటి విస్తృత శ్రేణి వస్తువులపై సుంకాలు సున్నాకి తగ్గుతాయని కేంద్ర మంత్రి పీయూశ్ గోయల్ చెప్పారు. ఆయా రంగాల్లో భారీగా లాభాలు వస్తాయన్నారు. దీంతో భారత ఎగుమతుల పోటీ సామర్థ్యం పెరుగుతుందని, 'మేక్ ఇన్ ఇండియా'కి బలం చేకూరుతుందని గోయల్ పేర్కొన్నారు. అలాగే సెక్షన్ 232 కింద విమాన విడిభాగాలపై మినహాయింపులు, ఆటో విడిభాగాలపై టారిఫ్ రేట్ కోటా జనరిక్ ఔషధాలపై చర్చల ద్వారా ప్రత్యేక లాభాలు భారత్? లభించనున్నాయని చెప్పారు.రైతుల ప్రయోజనాలకు పూర్తి రక్షణఅదే సమయంలో భారతీయ రైతులు, పాడిపరిశ్రమ ప్రయోజనాలను పూర్తిగా కాపాడతామని పీయూశ్ గోయల్ తెలిపారు. మొక్కజొన్న, గోధుమ, వరి, సోయా, పౌల్ట్రీ ఉత్పత్తులు, పాలు, చీజ్, ఇథనాల్, పొగాకు, కొన్ని కూరగాయలు, మాంసం వంటి వ్యవసాయ, పాల ఉత్పత్తులకు పూర్తిగా రక్షణ కల్పిస్తామని పునరుద్ఘాటించారు. రైతుల ప్రయోజనాలను కాపాడటానికి, గ్రామీణ జీవనోపాధిని నిలబెట్టే విషయంలో భారత్ నిబద్ధతను ఈ ఒప్పందం ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు.భారత్–అమెరికా మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందం ఖరారైనట్లు ఇరుదేశాలు ఓ సంయుక్త ప్రకటనను విడుదల చేశాయి. ఇరుదేశాలకు ప్రయోజనకరమైన ద్వైపాక్షిక వాణిజ్యఒప్పందం కోసం ఫ్రేమ్‌వర్క్‌ను ఏర్పాటు చేసినట్లు ఉమ్మడి ప్రకటనలో పేర్కొన్నాయి. ఇది కీలకమైన మైలురాయిగా నిలుస్తుందని తెలిపాయి. ఈ ఒప్పందంలో భాగంగా అదనపు మార్కెట్ అవకాశాలను కల్పించడం, మరింత పటిష్టమైన 'సరఫరా' వ్యవస్థను నిర్మించడంపై దృష్టి సారించినట్లు చెప్పాయి. ఈ ఒప్పందంలో భాగంగా భారత ఉత్పత్తులపై ఉన్న 50 శాతం సుంకాన్ని 18 శాతానికి తగ్గిస్తున్నట్లు అమెరికా ప్రకటించింది. అలాగే తమ దేశం నుంచి 500 బిలియన్ డాలర్ల విలువైన దిగుమతులకు భారత్ అంగీకరించిందని తెలిపింది.

# బీఎంసీ మేయర్ ఎన్నిక
## బీజేపీ అభ్యర్థిగా రితూ తావ్డే

**ముంబై:** బృహన్‌ముంబై మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పదవికి మహాయుతి కూటమి తమ అభ్యర్థిని ఖరారు చేసింది. బీజేపీ కార్పొరేటర్ రితూ తావ్డే ను తమ అభ్యర్థిగా నిర్ణయించినట్టు ఆ పార్టీ నేత అమిత్ సతమ్ ప్రకటించారు. షిండే శివసేన నేత సంజయ్ శంకర్ ఘాడి ని డిప్యూటీ మేయర్ అభ్యర్థిగా ఎంపిక చేశామని తెలిపారు.రితూ తావ్డే మూడుసార్లు కార్పొరేటర్‌గా ఎన్నికయ్యారు. బీఎంసీ విద్యా కమిటీ అధ్యక్షురాలిగా కూడా పని




చేశారు. సంజయ్ శంకర్ ఘాడి 15 నెలలుగా 5వ నెంబర్ వార్డు మెంబర్‌గా ఉన్నారు. 2022లో శివసేనలో చీలిక ఏర్పడినప్పుడు ఏక్‌నాథ్ షిండే వర్గంలో చేరిన వారిలో ఆయన కూడా ఉన్నారు.బీఎంసీతో సహా అన్ని మున్సిపల్ కార్పొరేషన్లకు గత జనవరి 15న ఎన్నికలు జరుగగా, 16న ఫలితాలు వెలువడ్డాయి. 227 మంది సభ్యుల బీఎంసీకి జరిగిన ఎన్నికల్లో బీజేపీ–శివసేన కూటమి 118 స్థానాలతో మెజారిటీ కంటే నాలుగు స్థానాలు ఎక్కువగా గెలుచుకుంది. మహాయుతి కూటమిలో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సీపీ) భాగస్వామిగా ఉన్నప్పటికీ ఈసారి ఎన్నికల్లో మాత్రం ఒంటరిగా పోటీ చేసి 3 సీట్లు గెలుచుకుంది. వీటితో కలిపి మహాయుతి కూటమి బలం 121కి చేరింది.కాగా, గత 25 ఏళ్లుగా బీఎంసీని ఏలిన ఉద్ధవ్ ఠాక్రే శివసేన 65 సీట్లు గెలుచుకుంది. కాంగ్రెస్ 24, రాజ్ ఠాక్రే మహారాష్ట్ర నవ్‌నిర్మాణ్ సేన (ఎంఎన్‌ఎస్) 6 సీట్లు దక్కించుకున్నాయి. ఏఐఎంఐఎం–8, సమాజ్‌వాదీ పార్టీ–2 సీట్లు గెలుచుకున్నాయి. ఉద్ధవ్ ఠాక్రే శివసేన, ఈసారి కలిసి పోటీ చేయగా, కాంగ్రెస్, ఎన్‌సీపీ (ఎస్‌పీ) ఒంటరిగా పోటీ చేశాయి.

# 'హౌడీ మోదీపై నమస్తే ట్రంప్‌దే ఆధిపత్యం'–
## మధ్యంతర వాణిజ్య ఒప్పందం వేళ కాంగ్రెస్ విమర్శలు

**న్యూఢిల్లీ:** భారత్– అమెరికా మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదరడంపై కాంగ్రెస్ స్పందించింది. మోదీ కౌగిలింతలు, ఫోటో షూట్‌లు దేశానికి పెద్దగా ప్రయోజనం చేకూర్చలేదని విమర్శించి ంది. స్నేహితుడు ఎన్నటికీ స్నేహితుడిగా కొనసాగబోడంటూ (దోస్త్ దోస్త్ నా రహా) వ్యంగ్యాస్త్రాలు సంధించింది. హౌడీ మోదీ కంటే నమస్తే ట్రంప్‌దే పైచేయి అయ్యిందని ఎద్దేవా చేసింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఎక్స్ పోస్ట్‌లో చేశారు.'దేశంలోని రైతుల ప్రయోజనాలకు దెబ్బతీసి యూఎస్ అన్నదాతలకు మేలు'భారత్– అమెరికా మధ్యంతర వాణిజ్య ఒప్పందం గురించి ఇరు దేశాలు చేసిన సంయుక్త ప్రకటనలో డీల్ వివరాలను సరిగ్గా ప్రస్తావించలేదని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ ఆరోపించారు. కానీ ఈ ప్రకటనతో భారత్ ఇకపై రష్యా నుంచి చమురును దిగుమతి చేసుకోదని తెలుస్తుందన్నారు. ఒకవేళ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా గాని రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తే ఇండియా ఎగుమతులపై 25శాతం సుంకాలు తిరిగి విధించవచ్చని అమెరికా ప్రకటించిందని తెలిపారు. దేశంలోని అన్నదాతల ప్రయోజనాలను దెబ్బతీసి మరీ అమెరికన్ రైతులకు సాయం చేకూరేలా భారత్ దిగుమతులపై సుంకాలు తగ్గించనుందని పేర్కొన్నారు. ఈ క్రమంలో అమెరికా నుంచి భారత్‌కు వార్షిక దిగుమతులు మూడు రెట్లు పెరుగు తాయని అన్నారు. దీంతో భారత వాణిజ్య మిగులు తుడిచిపెట్టుకుపోతుందని విమర్శించారు."భారత్ అమెరికాకు చేసే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ), ఇతర సేవల ఎగుమతులపై ఇంకా





అనిశ్చితి కొనసాగుతుంది. దీంతో భారత ఎగుమతుల్లోని కొన్ని వస్తువులు గతంలో కన్నా ఎక్కువ టారిఫ్‌లను ఎదుర్కొంటాయి. మోదీ కౌగిలింతలు, ఫోటో షూట్?లు దేశానికి పెద్దగా ప్రయోజనం చేకూర్చలేదు. హౌడీ మోదీ కంటే నమస్తే ట్రంప్ పైచేయి సాధించారు. స్నేహితుడు ఎన్నటికీ స్నేహితుడిగానే కొనసాగబోరు. " అని జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా మోదీపై విమర్శలు గుప్పించారు.ఇరుదేశాల మధ్య ఖరారైన ట్రేడ్ డీల్ఇండియా–యూఎస్ మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదిరింది. అందుకు సంబంధించి ఇరు దేశాలు ఓ సంయుక్త ప్రకటనను రిలీజ్ చేశాయి. భారత ఉత్పత్తులపై ఉన్న 50 శాతం సుంకాన్ని 18 శాతానికి తగ్గిస్తున్నట్లు అమెరికా వెల్లడించింది. ఇరు దేశాలకు ప్రయోజనకరమైన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం ఫ్రేమ్‌వర్క్‌ను ఏర్పాటు చేసినట్లు ఉమ్మడి ప్రకటనలో స్పష్టం చేశాయి.అమెరికా కీలక ప్రకటనరష్యా నుంచి చమురు కొనుగో ళ్లను నిలిపివేసేందుకు భారత్ అంగీకరించిందని అమెరికా ప్రకటి ంచింది. అమెరికా నుంచి భారీగా ఇంధనం, గ్యాస్‌ను దిగుమతి చేసుకునేందుకు అంగీకరించినట్లు తెలిపింది. తమ దేశం నుంచి 500 బిలియన్ డాలర్ల విలువైన దిగుమతులకు భారత్ అంగీ కరించిందని స్పష్టం చేసింది.హర్షం వ్యక్తం చేసిన మోదీఅ గ్రరాజ్యం అమెరికా, భారత్ మధ్య ట్రేడ్ డీల్ ఖరారవ్వడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమాన్ని బలోపేతం చేస్తుందని అభిప్రాయపడ్డారు. రైతులు, వ్యవస్థాపకులకు కొత్త అవకాశాలను అందిస్తుందని తెలిపారు. మహిళలు, యువతకు ఉద్యోగాలను సృష్టిస్తుందని స్పష్టం చేశారు. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.భారత్, అమెరికాలకు ఇదొక శుభవార్త అని, రెండు గొప్ప దేశాల మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందానికి ఫ్రేమ్‌వర్క్‌ను ఖరారు చేశామని మోదీ వెల్లడించారు. "ఈ డీల్ దేశంలోని కష్టపడి పనిచేసే రైతులు, వ్యవస్థాపకులు, ఎంఎస్‌ఎంఈలు, స్టార్టప్ ఆవిష్కర్తలు, మత్స్యకారులకు కొత్త అవకాశాలను ఇస్తుంది. ఈ ఒప్పందం మేక్ ఇన్ ఇండియా లక్ష్యాన్ని మరింత బలోపేతం చేస్తుంది" అని మోదీ పేర్కొన్నారు.

# ఓటుకు రూ.2వేలు పంచేందుకు సిద్ధమైన డీఎంకే

**- బీజేపీ చీఫ్ నయినార్ నాగేంద్రన్ ఆరోపణ**

**చెన్నై:** త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓటుకు రూ.2 వేల చొప్పున పంపిణీ చేసేలా నియోజకవర్గానికి డీఎంకే రూ.20కోట్లు కేటాయించిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ ఆరోపించారు. తిరునల్వేలిలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. విద్య, ఉపాధి తదితర రంగాల్లో ఒకప్పుడు అగ్రగామిగా ఉన్న రాష్ట్రం ప్రస్తుతం మాదకద్రవ్యాల



మత్తులోతూలుతోందని విమర్శించారు. 2021 ఎన్నికల్లో లాగే అచరణకు సాధ్యంకాని హామీలు గుప్పించి డీఎంకే మళ్లీ అధికారంలోకి రావాలనే ఆశతో ఓటర్లకు నగదు పంపిణీ చేయనుందన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో లబ్దిపొందాలనే పొంగల్ కానుకగా ఈ ఏడాది ఒక్కొక్క రేషన్‌కార్డుకు రూ.3వేల చొప్పున నగదు పంపిణీ చేశారని ఆరోపించారు. డీఎంకే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో ఇప్పటివరకు 33 లాకప్?డెత్‌లు జరిగాయని, సక్రమంగా పన్నులు చెల్లిస్తున్న ప్రజానీకానికి కనీస వసతులు కల్పించడంలో కూడా ఈ మోడల్ ప్రభుత్వం విఫలమైందన్నారు. మదురైలో మార్చి 1న ప్రధాని నరేంద్రమోదీ పాల్గొననున్న బహిరంగ సభ మహానాడులా నిర్వహించనున్నట్లు నాగేంద్రన్ వెల్లడించారు.

# ఎంపీ పప్పూ యాదవ్ అరెస్టు తప్పుపట్టిన రాహుల్, ప్రియాంక

**పాట్నా:** పూర్ణియా పార్లమెంటు సభ్యుడు పప్పూ యాదవ్ ను పాట్నా పోలీసులు ఆయన నివాసంలో అరెస్టు చేశారు.1995 నాటి వివాదాస్పద భూముల కేసులో శుక్రవారం రాత్రి ఈ అరెస్టు జరిగింది. పాత ఐపీసీ (ప్రస్తుతం భారతీయ న్యాయ సంహిత) సెక్షన్లు 419, 420, 468, 448, 506, 120దీ కింద ఆయనపై గర్దానీబాగ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైనట్టు పాట్నా ఎస్పీ భానుప్రతాప్ సింగ్ తెలిపారు. ప్రస్తుతం ఈ కేసు విచారణ జరుగుతోందని, షెడ్యూల్ తేదీకి కోర్టు ముందు హాజరుకావడంలో ఎంపీ విఫలమయ్యారని, దీంతో ఈ అరెస్టు జరిగిందని చెప్పారు.పప్పూయాదవ్‌కు వైద్య సదుపాయాలు కల్పించడంతో పాటు, ఒక కేర్‌టేకర్‌ను కూడా అనుమతించినట్టు సింగ్ తెలిపారు. వైద్య పరీక్షల అనంతరం కోర్టు ముందు హాజరుపరుస్తామని చెప్పారు. ఆరుసార్లు ఎంపీగా ఉన్న రాజేష్ రంజన్ అలియాస్ పప్పూ యాదవ్ స్వతంత్ర అభ్యర్థిగా 2024 లోక్‌సభ ఎన్నికల్లో పూర్ణియా నియోజకవర్గం నుంచి గెలుపొందారు.రాహుల్, ప్రియాంక ఖండనపప్పూయాదవ్



అరెస్టును లోక్‌సభలో కాంగ్రెస్ విపక్ష నేత రాహుల్ గాంధీ, ఆయన సోదరి, పార్లమెంటు సభ్యురాలు ప్రియాంక గాంధీ వాద్రా ఖండించారు. నితీశ్ కుమార్ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. న్యాయం కోసం నిలబడే పప్పూ యాదవ్‌ను రాజకీయ కక్షతోనే అరెస్టు చేసినట్టు రాహుల్ ఆరోపించారు. నీట్ అభ్యర్థిని అనుమానాస్పద మృతిపై న్యాయం అడిగినందుకే ఆయన అరెస్టు జరిగిందన్నారు. జవాబుదారీ తనాన్ని ప్రశ్నించిన వాళ్ల గొంతు నొక్కుతున్నారని, భయపెడుతు న్నారని ఆరోపించారు. పప్పూ యాదవ్ అరెస్టును ప్రియాంక గాంధీ ఖండించారు. అన్యాయం, అణచివేతలకు పాల్పడటమే బీజేపీ, భాగస్వామ్య పార్టీల ఎజెండాగా మారిందన్నారు.కాగా, నీట్ అభ్యర్థిని మరణంతో పప్పూ యాదవ్ తరచు జహనాబాద్ వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించేవారు. పోలీసు విచారణను కూడా ఆయన బహిరంగంగానే ప్రశ్నించేవారు. తొలుత ఈ కేసుపై బీహార్ పోలీసులు 'సిట్'ను ఏర్పాటు చేశారు. అయితే కేసు అపరిష్కృతంగానే మిగిలిపోవడంతో సీబీఐకి బదిలీ చేశారు. అయితే సీబీఐ ఇంతవరకూ ఈ కేసుపై లాంఛనంగా ఎలాంటి దర్యాప్తు చేపట్టలేదు.

# నడి సముద్రంలో చమురు స్మగ్లింగ్ ముఠా ఆటకట్టు మూడు నౌకలు స్వాధీనం

**ముంబై:** నడి సముద్రం చమురు అక్రమరవాణా చేస్తున్న అంతర్జాతీయ స్మగ్లింపు ముఠాను భారత కోస్ట్ గార్డ్ సిబ్బంది సమర్ధవంతంగా అడ్డుకున్నారు. మూడు నౌకలను అదుపులోకి తీసున్నట్టు తీర ప్రాంత భద్రతా అధికారులు శనివారంనాడు ఒక ప్రకటనలో తెలిపారు. ముంబైకి 100 నాటికల్ మైళ్ల దూరంలో ఈనెల 5–6 తేదీల్లో ఈ ఆపరేషన్ నిర్వహించినట్టు చెప్పారు.



అధికారుల సమాచారం ప్రకారం, భారత ఎక్స్‌క్లూజివ్ ఎకనామిక్ జోన్‌లో అనుమానాస్పద కదలికను గుర్తించిన కోస్ట్ గార్డ్ సిబ్బంది ఓడల రాకపోకలపై నిఘా ఉంచారు. ఈ క్రమంలో మూడు నౌకలను అడ్డుకుని తనిఖీలు నిర్వహించడంతో చమురు స్మగ్లింగ్ వ్యవహారం బయటపడింది. ప్రస్తుతం ఘర్షణలు జరుగుతున్న దేశాల నుంచి తక్కువ ధరకు చమురు సేకరించి అక్రమంగా రవాణా చేస్తున్నట్టు గుర్తించారు. అంతర్జాతీయ జలాల్లో నుంచి మోటార్ ట్యాంకర్ ద్వారా చమురును తరలిస్తున్నారని, తద్వారా భారత్ తదితర తీరప్రాంత రాష్ట్రాలకు కస్టమ్స్ సుంకాలను ఎగగొడుతున్నారని అధికారులు తెలిపారు.వివిధ దేశాల్లోని హ్యాండర్ల నెట్‌వర్క్ ద్వారా ఈ ముఠా స్మగ్లింగ్ జరుపుతోందని, ఎవరికీ పట్టుబడకుండా తరచు ఓడల గుర్తింపులను మారుస్తోందని అధికారులు చెప్పారు. కాగా, పట్టుబడిన మూడు నౌకలను తదుపరి విచారణ కోసం ముంబైకి తరలిస్తున్నారు. లీగల్ చర్యల కోసం ఇండియన్ కస్టమ్స్, ఇతర దర్యాప్తు ఏజెన్సీలకు అప్పగించనున్నారు. ఈ నౌకల యజమానులు విదేశాల్లో ఉన్నట్టు అధికారులు చెప్పారు.

# ఇస్లామాబాద్ పేలుడుపై పాకిస్థాన్ కారుకూతలు- గట్టిగా కౌంటర్ ఇచ్చిన భారత్

**న్యూఢిల్లీ:** ఇస్లామాబాద్‌లోని మసీదు సమీపంలో జరిగిన ఆత్మహుతి దాడి ఘటనపై పాకిస్థాన్ కారుకూతలు కూసింది. ఈ ఆరోపణలపై భారత్ సైతం అదే స్థాయిలో స్పందించింది. పాకిస్థాన్ చేస్తున్న ఆరోపణలను భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఈ) తిప్పికొట్టింది. వారి దేశంలోని అంతర్గత సమస్యలను పరిష్కరిం చుకోలేక భారత్‌పై నెపం నెట్టడం పసలేని చర్యగా అభివర్ణించింది. ఇలాంటి ఆరోపణలు అర్థరహితమని పేర్కొంది. ఈ మేరకు ఒక ప్రకటనను విడుదల చేసింది."ఇస్లామాబాద్‌లోని మసీదు వద్ద జరిగిన బాంబు దాడి ఖండించదగినది. ఈ ఘటనలో జరిగిన ప్రాణ నష్టానికి భారత్ ప్రగాఢ సంతాపం తెలియజేస్తోంది. పాకిస్థాన్‌ను పీడిస్తున్న సమస్యలను పరిష్కరించుకోకుండా, తమ స్వయంకృత అపరాధాలకు ఇతరులను నిందిస్తూ భ్రమల్లో బతకడం దురదృష్టకరం. పాక్ చేస్తున్న ఇలాంటి ఆరోపణలను భారత్ ఖండిస్తోంది. ఇవి ఎంత ఆధారరహితమైనవో, అంత అర్థరహితమైనవి కూడా" అని విదేశాంగ శాఖ పేర్కొంది.ఇంతకీ




పాకిస్థాన్ ఏమన్నదంటేఇ స్లామాబాద్‌లో జరిగిన బాంబు పేలుడు ఘటన అనంతరం పాకిస్థాన్ ప్రభుత్వం భారత్‌పై తీవ్రమైన ఆరోపణలు చేసింది. ఈ దాడిని భారత్ ప్రేరేపించిందని ఆరోపిస్తూ ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆత్మాహుతి దాడి వెనుక భారత్ పాత్ర ఉందని ఆయన ఆరోపించారు. అలాగే, ఈ దాడికి అఫ్గానిస్థాన్‌తో సంబంధాలు ఉన్నాయని పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మరో ఆరోపణ చేశారు. దాడిలో పాల్గొన్న వ్యక్తి అఫ్గానిస్థాన్‌లో తాజా లఉన్నాయంటూ ఆరోపించారు. అంతేకాదు, దీనికి పాకిస్థాన్ గట్టిగా బదులిస్తుందని కూడా హెచ్చరించారు.తీవ్రంగా ఖండించిన అఫ్గాన్‌అయితే ఈ ఆరోపణలను తాలిబన్ ప్రభుత్వం తీవ్రంగా తోసిపుచ్చింది. తగిన ఆధారాలు లేకుండా అనాలోచితంగా చేస్తున్న ఆరోపణలుగా అఫ్గాన్ రక్షణ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఎనాయతుల్లా ఖ్వారాజ్మీ పేర్కొన్నారు. గతంలో జరిగిన దాడులకు కూడా ఇలాగే ఆధారాలు లేకుండా అఫ్గానిస్థాన్‌ను నిందించారని ఆయన గుర్తు చేశారు. దాడి జరిగిన వెంటనే బయటి దేశాల హస్తం ఉందని వేలెత్తి చూపే పాక్ అధికారులు, అది జరగకముందే ఎందుకు అడ్డుకోలేకపోతున్నారని ప్రశ్నించారు.

# న్యాయం కోరిన పప్పు యాదవ్ అరెస్ట్ రాజకీయ ప్రతీకారమే

**బిహార్ :** బిహార్‌లోని పట్నాలో నీట్ పరీక్షకు సిద్ధమవుతున్న ఓ విద్యార్థిని అనుమానాస్పద మృతి వ్యవహారం రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపుతోంది. ఆ కేసులో న్యాయం కోరుతూ స్వరం వినిపించిన పూర్ణియా ఎంపీ పప్పు యాదవ్ అరెస్టు కావడం రాజకీయ ప్రతీకార చర్యేనని లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. బాధిత కుటుంబానికి అండగా నిలిచిన వారిని భయపెట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని



విమర్శించారు.రాహుల్ గాంధీ సోషల్ మీడియా వేదిక ఎక్స్?లో స్పందిస్తూ, "కుమార్తెకు న్యాయం చేయాలని గళమెత్తిన ఎంపీ పప్పు యాదవ్‌ను అరెస్ట్ చేయడం పూర్తిగా రాజకీయ కక్షసాధింపు. బాధ్యత కోరే ప్రతి స్వరాన్ని అణిచివేయాలనే ప్రయత్నం ఇది. ఇది రాజకీయ విషయం కాదు. బిహార్ కుమార్తెల గౌరవం, భద్రతకు సంబంధించిన ప్రశ్న" అని పేర్కొన్నారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..